305

Question Booklet Sl. No.
1253031

ఇంటర్మీడియట్ (ఎ పి ఒ ఎస్ ఎస్)

మార్చి 2025

# తెలుగు

సమయం : 3 గంటలు

గరిష్ఠమార్కులు : 100

సూచనలు :
1) ఈ ప్రశ్నపత్రంలో ఐదు విభాగాలున్నాయి.
2) కొన్ని విభాగాల్లోని ప్రశ్నలలో ఎంపిక చేసుకున్న వాటికే సమాధానం వ్రాయవచ్చు.
3) ఆయా ప్రశ్నలకు రాయాల్సిన సమాధానాలకు విధించిన పరిమితులను దృష్టియందుంచుకోండి.
4) సమాధానాలను దోషరహితంగా అందంగా రాయండి.
5) ప్రశ్నాపత్రాన్ని ఒకటికి రెండుమార్లు చదవండి.
6) ప్రశ్నలకు సమాధానాలు రాసిన తరువాత ఒకసారి సరిచూసుకోండి.

## విభాగము - I

I. A) క్రింది పద్యాల్లో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి. (4 మార్కులు)

అ) తమ్ముని఻ గూడి పుణ్యగుణధాముడు రాము఻డు వచ్చి మాల్యవం
తమ్మున సైన్య సంఘము ముదంబున఻ గొల్వగ నుండి భూమిపై
మిమ్ముల఻ జూచి రండనుచు మేటి కపీంద్రుల఻ బుచ్చి యందు మొ
త్తమ్ముగ మమ్ము఻ గొందఱను దక్షిణ భాగము చూడ఻బంపుచున్.

లేదా

ఆ) నానానేక పయూధముల్ వనములోనం బెద్దకాలంబు స
న్మానింపన్ దశలక్ష కోటి కరణీ నాథుండనై యుండి మ
ద్దానాంభః పరిపుష్ట చందన లతాంతచ్ఛాయలం దుండలే
కీ నీరాశ నిటేల వచ్చితి, భయం బెట్లో కదే యీశ్వరా!

B) క్రింది పద్యాల్లో ఒకదానికి భావం రాయండి. (2 మార్కులు)

వేరు పురుగు చేరి వృక్షంబుఁ జెరచును
చీడ పురుగు చేరి చెట్టుఁ జెరచు
కుత్సితుండు చేరి గుణవంతుఁజెరచురా
విశ్వదాభిరామ! వినురవేమ!

లేదా

సున్నితంబైననీ చేతి సుత్తె నుండి
బయలువడె నెన్నియెన్ని దేవస్థలములు
సార్థకముగాని యెన్ని పాషాణములకు
గలిగె నీనాడు పసుపు కుంకాల పూజ.

II. A) ఈ క్రింది ప్రశ్నలలో ఏవేని రెండింటికి ఇరవై పంక్తులకు మించని సమాధానాలు రాయండి. (2 × 5 = 10 మార్కులు)

1) 'శకుంతలో పాఖ్యానం' పాఠం ఆధారంగా సత్యం యొక్క గొప్పతనాన్ని వర్ణించండి.

2) శరదృతువును రాయలు వర్ణించిన విధమెట్టిది?

3) 'దండాలు దండాలు భరతమాత' పాఠ్యభాగ సారాంశం రాయండి.

4) కాళోజీ కవిత్వ తత్వాన్ని విశ్లేషించండి.

B) ఈ క్రింది ప్రశ్నలలో ఏవేని రెండింటికి ఇరవై పంక్తులకు మించని సమాధానాలు రాయండి. (2 × 5 = 10 మార్కులు)

1) రాతలో చేసే ప్రధాన దోషాలేవో ఉదాహరించండి.

2) సవర్ణదీర్ఘ సంధిని వివరించండి.

3) మాలపల్లి నవల గురించి క్లుప్తంగా వివరించండి.

4) పొడుపుకథ అంటే ఏమిటి? ఉదాహరణ ఇవ్వండి.

III. A) క్రింది ప్రశ్నలలో ఏవేని **మూడింటికి ఐదు** పంక్తులకు మించని సమాధానాలు రాయండి.

**(3 × 2 = 6 మార్కులు)**

1) జాతీయం ప్రత్యేకత ఏమిటి?

2) వ్యాసాలలోని ప్రధాన భేదాలను తెలపండి.

3) తొలి తెలుగు శాసనం గురించి వివరించండి.

4) నాటిక-ఏకాంకికకు మధ్యగల తేడాలేమిటి?

5) అనువాదంలో ఎదురయ్యే సమస్యలు ఏవి?

B) క్రింది ప్రశ్నలలో ఏవేని **మూడింటికి ఐదు** పంక్తులకు మించని సమాధానాలు రాయండి.

**(3 × 2 = 6 మార్కులు)**

1) ఆంజనేయుడు సీతతో ఏమని చెప్పాడు?

2) తల్లి లేకపోవడం వల్ల శివునికి వచ్చిన కష్టాలేవి?

3) పలనాటి సీమలోని వీరవనితల గూర్చి రాయండి.

4) త్రిమూర్తులతో కర్షకుని ఎలా పోల్చారు?

5) స్త్రీ చైతన్య సాహిత్యం రావడానికి గల నేపథ్యం ఏమిటి?

IV. A) క్రింది ప్రశ్నలలో **ఒకదానికి ఇరవై** పంక్తులకు మించని సమాధానాలు రాయండి.

**(1 × 5 = 5 మార్కులు)**

1) గాంధీజీ బాల్యంలో జరిగిన ముఖ్య సంఘటనలను పేర్కొనండి.

2) గాంధీజీ ఆత్మకథ వెలువడిన తీరెట్టిది?

B) క్రింది ప్రశ్నలలో **ఒకదానికి ఐదు** పంక్తులకు మించని సమాధానాలు రాయండి.

**(1 × 2 = 2 మార్కులు)**

1) పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు ఎలా ఉండాలని గాంధీజీ తెలిపాడు?

2) ఆత్మకథల వల్ల ప్రయోజనం ఏమిటి?

## విభాగము - II

V. A) క్రింది కవులలో ఒకరి గురించి ఐదు పంక్తులకు మించని సమాధానాలు రాయండి. **(1 × 2 = 2 మార్కులు)**

1) పాల్కురికి సోమనాథుడు
2) శ్రీశ్రీ

B) క్రింది రచయితలలో ఒకరి గురించి ఐదు పంక్తులకు మించని సమాధానం రాయండి. **(1 × 2 = 2 మార్కులు)**

1) ఉన్నవ లక్ష్మీనారాయణ
2) నార్ల వెంకటేశ్వరరావు

C) క్రింది పద్యపాఠ్యభాగ నేపథ్యాలలో ఒకదానికి ఐదు పంక్తులకు మించని సమాధానం రాయండి. **(1 × 2 = 2 మార్కులు)**

1) హరినెరిగినవాడు.
2) దేశ చరిత్రలు

D) క్రింది గద్య ప్రక్రియలలో ఒకదానికి ఐదు పంక్తులకు మించని సమాధానం రాయండి. **(1 × 2 = 2 మార్కులు)**

1) కథ
2) నవల

VI. క్రింది వాటిలో ఏవేని రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. **(2 × 2 = 4 మార్కులు)**

1) ఇది నిజము నమ్ము మూర్వీతనయా!
2) తల్లి లేకది యెట్లు దా నుదయించె?
3) దట్టడవులు దిరుగు మీరు తపసులు గారే!
4) తాజ్ మహల్ నిర్మాణానికి రాళ్ళెత్తిన కూలీలెవ్వరు?

## విభాగము - III

VII. A) క్రింది వానిలో ఏదేని ఒక అంశంపై లేఖ రాయండి. **(1 × 6 = 6 మార్కులు)**

1) దసరా పండుగను గురించి స్నేహితునికి లేఖ రాయండి.

లేదా

2) విద్యుత్ అంతరాయం గురించి సంబంధిత అధికారికి లేఖ రాయండి.

లేదా

3) నీవు చదివిన మంచి పుస్తకం గురించి తల్లిదండ్రులకు లేఖ రాయండి.

B) క్రింది వానిలో ఏదైనా ఒక అంశముపై ఇరవై పంక్తులకు మించని వ్యాసం రాయండి. **(1 × 6 = 6 మార్కులు)**

1) నిరుద్యోగ సమస్య
2) ఆధునిక జీవితంలో సాంకేతిక విజ్ఞానం
3) దూరదర్శన్ (టి.వి.)

VIII. A) క్రింది పేరాను సంక్షిప్తీకరించి రాయండి. **(1 × 2 = 2 మార్కులు)**

'నవల' రూపాన్ని అర్థం చేసుకోవాలంటే కథతో పోల్చి చూడవచ్చు. కథ జీవితంలో ఒక చిన్న కోణాన్ని ప్రదర్శిస్తే, నవల జీవితంలోని ఒక దశను లేదా అనేక దశలను చిత్రిస్తుంది. నవల సమకాలీన జీవిత వాస్తవికతను ప్రతిబింబిస్తుంది. ఇతివృత్తం, పాత్ర చిత్రణ నవలలో శ్రద్ధ చూపాల్సిన అంశాలు. నవల నిర్మాణంలో మరో ప్రధానమైన అంశం నేపథ్యం. నేపథ్యం అంటే నిర్దిష్టమైన కాలం, ప్రాంతం అని అర్థం. నవలా నిర్మాణంలో మరో ముఖ్యాంశం దృష్టికోణం, దానిలోని శైలి. ఈ విధంగా పై అంశాలన్ని నవలా లక్షణాలుగా పేర్కొనవచ్చు.

B) క్రింది పేరాను తెలుగులోనికి అనువదించి రాయండి. **(1 × 2 = 2 మార్కులు)**

Health is the basis of success. Health is wealth. Next character it is the greatest national asset. As citizens, building of character and safe guarding health should be our primary duty to the nation.

C) క్రింది పద్యం చదవండి. ఆ తర్వాత ఇచ్చిన ప్రశ్నలకు ఒక్కో వాక్యంలో సమాధానం రాయండి. **(4 × ½ = 2 మార్కులు)**

నీళ్ళలోని చేప నెరిమాంసమాశకు
గాలమందు చిక్కి కూలినట్లు
ఆశపుట్టి మనుజుడా రీతి చెడిపోవు
విశ్వదాభిరామ! వినురవేమ!

ప్రశ్నలు:

1) పై పద్యం రాసిన కవి ఎవరు?
2) నీటిలోని చేప దేనికి ఆశ పడింది?
3) చేప దేనికి చిక్కి నశించిపోయింది?
4) మనిషికి ఏమి పుట్టి నశించిపోతున్నాడు?

D) క్రింది పేరాను చదవండి. ఆ తరువాత ఇచ్చిన ప్రశ్నలకు ఒక్కో వాక్యంలో సమాధానం రాయండి. **(4 × ½ = 2 మార్కులు)**

కారెంపూడి పల్నాటి యుద్ధంలో బాలచంద్రుడు తన కత్తి పదను ప్రదర్శించాడు. శత్రువుల రక్తం చిందింది. ఈ వీర రక్తమే నాగులేరై ప్రవహించింది. మహాభారత సంగ్రామంతో చాలా పోలికలుండడం వల్ల పల్నాటి చరిత్రను పల్నాటి భారతం అని కూడా పిలుస్తారు. బాలచంద్రుని అభిమన్యుతో పోలుస్తారు. అతని కదన కౌశలాన్ని శ్రీనాథ మహాకవి పల్నాటి చరిత్ర పేరుతో రాశాడు. శ్రీనాథ కవిరాజు చంద్రవంక నదిని వర్ణించి చెప్పాడు. ఆ నది ఎద కరిగింది. ఎత్తిపోతల జలపాతమై దుమికింది.

ప్రశ్నలు:

1) పల్నాటి వీరుల రక్తం ఏ నదిగా మారింది?
2) పల్నాటి చరిత్రకు ఏ కథతో పోలికలున్నాయి?
3) బాల చంద్రుని ఎవరితో పోలుస్తారు?
4) పల్నాటి చరిత్ర రాసిన మహాకవి ఎవరు?

## విభాగము - IV

IX. A) క్రింది పదాలలో ఒకదానికి సంధి విడదీసి రాయండి. **(1 మార్కు)**

1) లోకేశులు
2) అత్తన్వి

B) క్రింది పదాలలో ఒకదానిని కలిపి రాయండి. **(1 మార్కు)**

1) తల్లి + ఉన్న
2) మహా + ఆత్ముడు

C) క్రింది సమాస పదాలలో ఒకదానికి విగ్రహవాక్యం రాయండి. **(1 మార్కు)**

1) నల్లరాయి
2) పాడిపంటలు

D) క్రింది విగ్రహ వాక్యాలలో ఒకదానికి సమాసపదం రాయండి. **(1 మార్కు)**

1) కవులలో రాజు
2) చంచలమైన అక్షులు కలది

E) క్రింది పదాలలో ఒకదానికి వ్యుత్పత్త్యర్థం రాయండి. (1 మార్కు)

1) గురువు

2) భూమిజ

F) క్రింది పదాలలో ఒకదానికి పర్యాయపదాలు రాయండి. (1 మార్కు)

1) ఏనుగు

2) భుజంగము

G) క్రింది పదాలలో ఒకదానికి నానార్థాలు రాయండి. (1 మార్కు)

1) కరం

2) వర్ణం

H) క్రింది పదాలలో ఒకదానికి ప్రకృతి లేదా వికృతి రూపం రాయండి. (1 మార్కు)

1) దిశ

2) బత్తి

I) క్రింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా మార్చి రాయండి. (1 మార్కు)

బాలు ఏడ్చాడు. బాలు నిద్రపోయాడు.

J) క్రింది సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యంగా మార్చి రాయండి. (1 మార్కు)

వర్షాలు బాగా కురిశాయి. పంటలు బాగా పండలేదు.

K) క్రింది ప్రత్యక్ష కథనాన్ని పరోక్షకథనంలోకి మార్చి రాయండి. (1 మార్కు)

కృష్ణుడు "అర్జునా నా మాట విను" అని అన్నాడు.

L) క్రింది కర్మణి వాక్యాన్ని కర్తరి వాక్యంగా మార్చి రాయండి. (1 మార్కు)

రావణుడు రామునిచే చంపబడ్డాడు.

M) క్రింది పారిభాషిక పదానికి ఒక్కో ఉదాహరణ ఇవ్వండి. (1 మార్కు)

1) అకర్మక క్రియ

2) భూతకాల క్రియ

N) క్రింది పద్యపాదానికి గణవిభజన చేసి; ఆ పద్య లక్షణం రాయండి. (2 మార్కులు)

నానానేక పయోధముల్ వనములోనం బెద్దకాలంబు స

O) క్రింది వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి లక్షణం రాయండి. (2 మార్కులు)

సుందర దరహాసములు

P) క్రింది జాతీయాలలో ఏవేని రెండింటికి సొంతవాక్యాలు రాయండి. (2 మార్కులు)

1) ఆవిష్కరించుట

2) నిలచిపోవుట

3) తోకముడుచు

4) డొల్లతనము

## విభాగము - V

X. క్రింది ప్రశ్నలకు నాలుగేసి సమాధానాలున్నాయి. వాటిలో ఒకటి మాత్రమే సరియైనది. ఆ సరియైన సమాధానాన్ని గుర్తించి, దాని సంకేతాన్ని ప్రక్కనున్న కుండలిలో రాయండి. (4 × 1 = 4 మార్కులు)

1) దుష్యంతుడు శకుంతలను ఎలా వివాహం చేసుకొన్నాడు? [ ]

(అ) రాక్షస వివాహం (ఆ) బ్రాహ్మ వివాహం

(ఇ) ఆర్ష వివాహం (ఈ) గాంధర్వ వివాహం

2) హనుమంతుడు సీతకిచ్చిన ఆభరణం ఏది? [ ]

(అ) చూడామణి (ఆ) ఉంగరం

(ఇ) శిరోరత్నం (ఈ) హారము

3) ఆత్మశుద్ధిలేని ఆచారం ఎందుకు? అని ప్రశ్నించిన కవి ఎవరు? [ ]

(అ) వేమన (ఆ) బద్దెన

(ఇ) కంచెర్ల గోపన్న (ఈ) ధూర్జటి

4) ఏ తెలుగు చక్రవర్తుల వల్ల పలనాటి పౌరుషం పొంగింది? [ ]

(అ) శాతవాహనులు (ఆ) ఇక్ష్వాకులు

(ఇ) పల్లవులు (ఈ) కాకతీయులు